# న్యాయ పూర్తి వివరణ

న్యాయ పరిధి : ఇతరాలు
సెక్షన్ పరిధి : పౌరహక్కులు
ఉప సెక్షన్ పరిధి : మానవ హక్కుల చట్టం

## సంక్షిప్తంగా న్యాయ సమాచారం

భారత రాజ్యంగము కల్పించిన జీవించే హక్కు స్వేచ్ఛ, సమానత్వము మరియు. గౌరవప్రద జీవనము సంబంధించిన హక్కులను మానవ హక్కులుగా పరిగణిస్తారు. ఈ మానవ హక్కులను పరిరక్షించుటకు గాను మానవ హక్కుల పరిరక్షణ చట్టము 1993 ఆవిర్భవించింది. దీని అమలు కోసం మానవహక్కుల కోర్టులను నిర్మించడం కూడా జరిగింది.

## విపులంగా న్యాయ వివరాలు

జాతీయ స్థాయిలో జాతీయ మానవ హక్కుల సంఘము, రాష్ట్రాల స్థాయిలో రాష్ట్ర మానవ హక్కుల సంఘాలు సమర్థవంతంగా మానవ హక్కులను పరిరక్షించుటకు కృషి చేస్తున్నాయి.

సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి గారి అధ్యక్షతన స్థాపించిన జాతీయ మానవ హక్కుల సంఘం ఢిల్లీలో ఉన్నది.

హైకోర్టు మాజీ ప్రధాన న్యా యమూర్తుల అధ్యక్షతన రాష్ట్రస్థాయి మానవ హక్కుల సంఘాలు స్థాపించబడతాయి

మానవహక్కులకు సంబంధించిన ఫిర్యాదులు విచారించునప్పుడు సదరు కమీషనుకు సివిల్ కోర్టుకున్న అధికారములు ఉంటాయి.

మానవ హక్కుల ఉల్లంఘన కేసులు, కోర్టులందు పెండింగు ఉన్నవిచారణలలో సదరు కోర్టువారి అనుమతితో కమీషన్‌వారు జోక్యం చేసుకొనవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాల ముందస్తు అనుమతితో జైలునుగాని లేదా ఇతర నిర్బంధములో ఉంచే స్థలాలనుగాని పరిశీలించి, అక్కడ పరిస్థితులను అధ్యయనం చేసి, తగు సిఫారసులు ప్రభుత్వమునకు చేయవచ్చును. మానవ హక్కులను కట్టుదిట్టంగా అమలు పరుచుటకు కావలసిన చర్యలను ప్రభుత్వానికి సిఫార్సు చేయవచ్చును.

కమీషను వారు ప్రధానంగా ఈ క్రింది వాటిపై దృష్టి కేంద్రీకరిస్తుంటారు:

పోలీసువారి దౌర్జన్యాలు, నిర్బంధ మరణాలు, ఎన్‌కౌంటర్ మరణాలు, జైలు స్థితిగతులు, అన్యాయంగా నిర్బంధించడం, అన్యాయంగా కేసులలో ఇరికించడం, ఎస్ సి, ఎస్ టి లపై దౌర్జన్యం, వెట్టిచాకిరి, బాలకార్మికుల నిర్మూలన, ఉగ్రవాదం, మతకలహాలు, బాల్యవివాహాలు, వరకట్న వేధింపులు, మహిళలపై అత్యాచారం మొదలైనవి, షెడ్యూల్ తెగల హక్కులపై, ప్రాజెక్టుల వలన నిరాశ్రయులైన వారి హక్కులపై కూడా కమీషన్ వారు దృష్టి కేంద్రీకరించారు.

## పరిష్కార పద్ధతి

## సెక్షన్ పేరు

సెక్షన్ - 12, మానవ హక్కుల రక్షణ చట్టం.

## ఫిర్యాదు ఎవరికి ఇవ్వాలి / ఎక్కడ ఇవ్వాలి ?

ఈ సంఘాలు స్వయంగా, బాధితుని దరఖాస్తుపై కాని మానవ హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు తగు దరఖాస్తుపై విచారణ జరుపుతుంది. మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన సంవత్సర కాలంలోపు ఫిర్యాదు చేయవలెను.

## కేసు ఫైల్ చేయడం ఎలా ?

ఫిర్యాదును ఇంగ్లీషు, హిందీ, తెలుగు ( రాజ్యంగములోని ఎనిమిదవ షెడ్యూల్‌లో పేర్కొనబడిన ఏ భాషలోనైనా) చేయవచ్చు.

- పోస్టుద్వారా ఐతే **National Human Rights Commission, Faridkot House, Copernicus Marg, New Delhi-110 001 Mobile No. 9810298900** (24 hrs.) లేదా ఫాక్సుద్వారా Nos. 91-11-23382911/23382734 లేదా ఈ - మెయిల్ emailed to **covdnhrc @nic.in** లేదా **State Human Rights Commission, Grihakalpa, M.J.Road, Hyderabad. Phone No. 040-23220627.** వారికి కూడా ఫిర్యాదు చేయవచ్చు ఇట్టి దరఖాస్తుపై ఏ విధమైన ఫీజు ఉండదు.

## తరువాత

ఈ కమీషనుకు సిఫార్సు చేసే అధికారము మాత్రమే ఉందికాని తనంతటతానే చర్యలు తీసుకునే అధికారం కాని, శిక్షవిధించే అధికారంకాని, చర్యలు అమలు పరిచే అధికారం లేదు. ఐతే కమీషనువారు (1) ప్రభుత్వానికి తగిన చర్య తీసుకొనవలసినదిగా సిఫారుసు చేయవచ్చు (2) సుప్రీం కోర్టు, హైకోర్టులలో రిట్ వేయవచ్చు (3) బాధితునికి, అతని కుటుంబానికి తగిన సహాయం చేయవల్సిందిగా సిఫార్సు చేయవచ్చు. ఒకవేళ కమీషను వారు ప్రభుత్వానికి ఏదైనా రిపోర్టు పంపించినచో అట్టి రిపోర్టు మీద ప్రభుత్వం తీసుకున్నట్టి చర్యను నెలలోగా తెలియపరచాలి.

## ప్రత్యామ్నాయ పరిష్కారం

ప్రత్యామ్నాయ పరిష్కారాలు లేవు